## స్వచ్ఛ భారత్ శుభ్రత పరిశుభ్రత కార్యక్రమం


పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు స్వచ్ఛ భారత్ శుభ్రత-పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణదుర్గంలోని కేంద్ర ప్రభుత్వం కార్యాలయం భారత్ సంచార నిగమ్ లిమిటెడ్, బిఎస్ఎన్ఎల్ ఎస్డిఇ ఇంజినీరింగ్ నారాయణ ట్రెజరి ఉద్యోగుల సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా కిషోర్ చౌదరి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో జెటిఓ సునీత, ఓబుళరాజు, మురళీ, జెఇ రమేష్, రోజ్లీ రాజేష్, జర్నలిస్టు లింగప్రసాద్ తదితరులు పాల్గొని కారాగ్రయలయాలు అన్ని శుభ్రం చేశారు.

## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

శెట్టూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త


స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేసిన శెట్టూరు గ్రామ సర్పంచు ఊరాలకు మార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదట మనం శుభ్రంగా ఉండాలి, తర్వాత మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి, తరువాత వాడలను శుభ్రంగా ఉంచుకుంటే గ్రామము పరిశుభ్రంగా ఉంటుందని, పరిశుభ్రంగా ఉండటం, ఉంచటం ఒక్క మనిషివల్లే సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిడిఓ కె.రఘురామరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ఖాన్, పంచాయితీ సెక్రెటరీ వ్యాస్‌రావు స్వచ్ఛభారత్ సెక్రెటరీ జయన్న, వ్యాయామ ఉపాధ్యాయులు, జెబి.ఎర్రిస్వామి విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## శెట్టూరు మండల అధ్యక్షులుగా వై.శివన్న యాదవ్


వై.శివన్న యాదవ్

శెట్టూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండలం వైఎస ఆర్‌సిపి నూతన మండల అధ్యక్షునిగా కంబాలపల్లి వాసి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వై.శివన్న యాదవ్‌ని, శెట్టూరు మండల నూతన వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి రెండవసారి మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు, వైఎస్ఆర్‌సిపికి, మా ఎమ్మెల్యే రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి ఉషాశ్రీ చరణ్‌కి, ప్రత్యేక ధన్యవాదాలు, కార్యకర్తల కోసం, పార్టీ ప్రతిష్ట కోసం ఎల్లవేళలా పనిచేస్తూ మరొకసారి వైఎస్ఆర్‌సిపి జెండా ఎగురవేసే విధంగా పని చేస్తానని తెలియజేశారు.

## అంబులెన్స్ రాలేకపోవడం వల్లే నా పాడి ఆవు మృతి చెందింది - రైతు ఆవేదన


చిలమత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త


మృతి చెందిన పాడి ఆవు వద్ద రైతు సత్యనారాయణ

మండలంలోని మొరుసలపల్లి గ్రామంలో శుక్రవారం పాడి ఆవు అనారోగ్యంతో మృతి చెందిందని రైతు సత్యనారాయణ కన్నీటి పర్యంతమయ్యారు. వివరాలు ఇలా వున్నాయి. మొరుసలపల్లి గ్రామంలో రైతు సత్యనారాయణకు రెండు పాడి ఆవులు వున్నాయి. వాటిని పోషించుకుంటూ జీవనం సాగించేవాడు. శుక్రవారం అనారోగ్యంతో ఒక పాడి ఆవు కడుపు ఉబ్బరం వచ్చి అస్వస్థతకు గురైందని అంబులెన్స్‌కు ఫోన్ చేయగా వారు సరైన సమయానికి రాకపోవడంతో ఆవు మృతి చెందిందని రైతు వాపోయాడు. మృతి చెందిన అనంతరం కొడికొండ పశువుల ఆసుపత్రిలో పనిచేస్తున్న సురేష్, పశువైద్యశాల కాంపౌండర్, సచివాలయం సిబ్బంది నాగమణికి ఫోన్ చేసి విషయం తెలపడం జరిగిందన్నారు. ఇన్సూరెన్స్‌కు గాను రెండు ఆవులకు వెయ్యి రూపాయలు చెల్లించానని రైతు తెలిపాడు. జూన్ 30న ఒక్కొక్క ఆవుకు 500 రూపాయల చొప్పున చెల్లించానని అదే రోజు సురేష్ కాంపౌండర్ కమ్మను ట్యాగ్ నెంబర్ 102823864958, 102823864856 ఇచ్చారని సత్యనారాయణ తెలిపారు. ఇందులో ఒక ఆవు మృతి చెందిందని ఆవు మృతితో దాదాపు 50 వేల రూపాయల వరకు నష్టపోయానని రైతు కన్నీటిపర్యంతమయ్యాడు. సచివాలయం సిబ్బంది నాగమణికి ఫోన్ ద్వారా విషయాన్ని తెలిపాపని ఆమె నీకు ఇష్టం వచ్చినట్లు ఏ అధికారికైనా చెప్పుకో ఎవరికైనా ఫిర్యాదు చేసుకోమని నిర్లక్ష ంగా సమాధానం ఇచ్చిందని సత్యనారాయణ తెలిపారు. వాస్తవానికి తాను కట్టిన ఇన్సూరెన్స్ డబ్బులు ఆఫీసులో జమ చేయకుండా ఆమె దగ్గరే వుంచుకోవడంతో ఇన్సూరెన్స్ డబ్బులు కోల్పోయినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సచివాలయం ఉద్యోగిపై చర్యలు తీసుకుని తనకు నష్టపరిహారం ఇప్పించాలని రైతు కన్నీరు పెట్టుకున్నారు. ఈ విషయంపై పశువైద్యాధికారిని వివరణగా కోరగా పాడి ఆవు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసని ఇన్సూరెన్స్‌ను చేయించుకోవాలని రైతులు కొంతమంది కట్టారు పది రోజుల గడువు వుంటుంది గడువులోపు కట్టింటే వారికి వరిస్తుందని, పది రోజుల తరువాత కట్టిన వారికి వర్తించదని ప్రభుత్వం గడువు ఇస్తుందని ఇచ్చినప్పుడు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యత

ధర్మవరం రూరల్,అక్టోబర్ 1,ప్రభాతవార్త:


శ్రమ దానం చేస్తున్న దృశ్యం

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యత అని ధర్మవరం రైల్వే డివిజన్ సీనియర్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ వీరయ్య,స్టేషన్ మాస్టర్ చల్లా నరసింహ నాయుడు తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడి పిలువు మేరకు స్వచ్ఛత కోసం శ్రమదానం కార్యక్రమాన్ని స్టేషన్ అవరణంలో బిజేపి నాయకులు,ఇదే తరహాలో ఆర్టీసి బస్టాండ్ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు పరిశుభ్రత ఎంఆర్‌సి ఆవరణంలో ఎంఈఓలు గ్రథాలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టారు.ఈ కార్యక్రమంలో రైల్వే హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ గాయత్రి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేషు,జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్,గుండా పుల్లయ్య,రైల్వే ఇన్స్పెక్టర్ కుమార్,ఆర్టీసి డిఎం మోతిలాల్ నాయక్,ఆర్టీసి నాయకులు నాగార్జునరెడ్డి,శ్రీరాములు,గ్రంధాలయ అధికారి సౌభాగ్యవతి తదితర అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి అంటే పేదల భూమి కాదా ?

- విలువైన భూమి అయితే పేదలకు ఇవ్వకూడదా ?
- వైసిపి ప్రభుత్వం ఈ తరహాలో పాలన చేయడం దారుణం
- భూ స్వాధీన పోరాటంలో సిపిఎం నాయకుల విమర్శ


మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

చిలమత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త

ప్రభుత్వ భూమి అంటే పేదలకు సంబంధించిన భూమి కాదా విలువైన భూమి అయితే పేదలకు ఇంటి నిర్మాణాలు చేసుకోవడానికి అర్హులు కాదా ఇలాంటి అవగాహన వున్న ప్రభుత్వాలు ప్రజలకు అవసరమా అంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిఎల్ నరసింహులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాబాజాన్, వ్యకాసం జిల్లా కార్యదర్శి పెద్దన్న అన్నారు. వారు మాట్లాడుతూ అధికారుల అవగాహన లోపంతో పేదలు గత నాలుగేళ్లుగా ఇళ్ల లేక బిక్కుబిక్కు మంటూ గుడిసెల్లో జీవించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం తరుపున రెవెన్యూ అధికారులు చూపిన భూమి కోర్టు కేసులో వుందని అక్కడ నిర్మాణం కుదరదని అంటున్నారని, మరి పేదలు ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణాల కోసం గుడిసెలు వేసుకుంటే విలువైన స్థలం కాబట్టి ఇవ్వలేమని అంటున్నారని పోనీ విలువైన భూమి అయిన పర్లేదు లేఅవుట్ వేసి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణాలు చేసివ్వమంటే ఆ పని చేయలేకున్నారని ఇక పేదలు ఎక్కడ నివాసం వుండాలో చెప్పాలన్నారు. భూస్వాధీన పోరాంటలో పాల్గొంటున్న వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఇదే కనుక జరిగే జిల్లా వ్యాప్త ఉద్యమంగా మారుస్తామని హెచ్చరించారు. పేదలు న్యాయబద్దంగా శాంతియుతంగా ప్రభుత్వం భూమిలో గుడిసెలు వేసుకుని జీవనం చేసుకుంటున్నారని వాటిని తొలగించాలంటే ముందు ఇచ్చిన హామి మేరకు ఇంటి పట్టాలు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. త్వరలోనే నీటి సౌకర్యం చందాలు వేసుకుని బోరు వేసుకుంటామన్నారు. బలవంతంగా గుడిసెలు తొలగిస్తే పేదలకు ఇళ్లు ఇచ్చే వరకు ప్రభుత్వ కార్యాలయాల ముందు తిష్టవేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, సదాశివరెడ్డి, చందు, శివ, చరణ్, మణిస్వామి, రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత


నవోదయ పాఠశాల ఆవరణలో పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో, లేపాక్షి దేవాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కంచిసముద్రం, తదితర గ్రామాల్లో ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు.


ఆలయం పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ నాగరాజు ఆధ్వర్యంలో ఎన్‌సిసి, స్కౌట్ విద్యార్థులు విద్యాలయం ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అదేవిధంగా లేపాక్షి ఆలయంలో పురావస్తుశాఖ ఆధ్వర్యంలో ఆలయానిన శుభ్రం చేశారు. లేపాక్షి ప్రాథమిక ఆర్యోగ కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ వెంకటచిరంజీవి నేతృత్వంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పరిసరాలను శుభ్రం చేశారు. కంచిసముద్రం గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, ఎంపిడిఓ నరసింహానాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కంచిసముద్రం గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా వుంచారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి శివన్న, ఎన్‌సిసి, స్కౌట్ విద్యార్థులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుని బాధ్యత

- నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూక్




శ్రమదానం చేస్తున్న చైర్మన్, కమిషనర్

పెనుకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుని బాధ్యత అని నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూక్ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద స్వచ్ఛతాహి సేవలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట కార్యక్రమం నిర్వహించిన శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కమిషనర్ తదితరులు చెత్తను తొలగించారు. చిపురు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం తెలుగు తల్లి సర్కిల్, అంబేద్కర్ కూడలి మీదుగా దర్గా సర్కిల్ వరకు శ్రమదానం చేసి రోడ్లను శుభ్రం చేశారు. డివైడర్‌లపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. సచివాలయసిబ్బంది, వాలెంటీర్లు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పారిశుద్ధ్య కార్మికులతో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన మానవహారంలో పాల్గొన్నారు. స్వచ్ఛతయే సేవ అనే కార్యక్రమానికి ఉద్యమ స్థాయిలో అంకితమవ్వాలని కమిషనర్ అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, బోయ బాబు, గణేష్, భాస్కర్‌నాయక్, శ్రీరాములు, జగనజాగృతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శశికళ, అధికారులు, పలువురుప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ ఆధ్వర్యంలో వృద్ధులకు సన్మానం

ధర్మవరం రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:


వృద్ధులకు సన్మానం చేస్తున్న దృశ్యం

పట్టణంలో ఆర్డీఓ కార్యాలయంనందు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులను ఆర్డీఓ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేకరు భారతదేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పాత్రను పోషించిన 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లను ఆర్డీఓ తిప్పేనాయక్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈఓ షెక్ కతిజున్ కుబ్రా,తహశీల్దార్ యుగేశ్వరి దేవి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఏలు ఓటరు జాబితాపై అప్రమత్తంగా ఉండండి

- ఎక్కడ ఏ ఓటు తొలగించినా.. వెంటనే ఫిర్యాదు చేయండి - బాబుతోనే నేను కార్యక్రమంలో శ్రేణులంతా పాల్గొనాలి - టిడిపి శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు

రామగిరి, అక్టోబర్ 1ప్రభాతవార్త


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

బిఎల్‌ఏలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని.. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. వైసీపీకి ఛాన్స్ ఇచ్చినట్టు అవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం టీడీపీ కార్యాలయంలో ఆమె పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా బిఎల్‌ఏలతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. మనం చంద్రబాబు అరెస్టు అయిన నేపథ్యంలో ఆవేదనతో నిరసనలు చేస్తున్నామని, ఇదే అదునుగా భావించి ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. మనకు చంద్రబాబు అరెస్టుపై నిరసనలు ఎంత ముఖ్యమో.. ఓట్ల అక్రమాలను అడ్డుకోవడంకూడా అంతే ముఖ్యమన్నారు. బిఎల్‌ఓలపై అధికార పార్టీ నేతలు ఒత్తిళ్లు తెచ్చి టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించే ప్రయత్నాలు సాగుతున్నాయని వీటిని అడ్డుకోవాలన్నారు. ఓట్ల తొలగింపుపై సరైన నోటీసులు ఇస్తున్నారా.. అందులో అర్హులు ఉన్నారా లేదా అన్నది పరిశీలించాలన్నారు. మీరు ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్నా.. పార్టీకి నష్టం తప్పదన్నారు. ప్రతి ఓటు విషయాన్ని సునిశితంగా పరిశీలించాలన్నారు. ఎక్కడైనా టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. దీనిపై ఎంత వరకైనా పోరాడుదామన్నారు. మరోవైపు బాబుతోనేను కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొనాలని సునీత నేతలకు పిలుపునిచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. ఆయన ఏ తప్పు చేయలేదన్నది అన్ని వర్గాలకు తెలియజేయాలన్నారు. గ్రామాలతో కరపత్రాలు పంపిణీ చేస్తూ 9261292612 నెంబర్‌కి మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. పార్టీ ఇప్పుడు కష్టాల్లో ఉందని, మనమందరం ఐక్యంగా పోరాడి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు.

## మారెమ్మదేవి ఉత్సవాలు



బెలుగుప్ప, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలో అంకంపల్లి గ్రామంలో 2, 3 తేదీల్లో శ్రీమారమ్మదేవి ఉత్సవాలు నిర్వహిస్తామని ఆ గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ మారమ్మదేవి ఉత్సవాలు 41 రోజుల తర్వాత మండల పూజ, మహాయజ్ఞ పూజలు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ మారెమ్మ దేవత జాతర చేస్తామని తెలిపారు. ఈ జాతరకు గ్రామంలోని ప్రజలు ఐక్యమత్యంగా చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

## పర్యాటకులతో కిటకిటలాడిన అన్నదాన భవనం

లేపాక్షి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో ఇటీవల ప్రారంభించిన లేపాక్షి అన్నదాన సత్రం పర్యాటకులతో కిటకిటలాడింది. దాదాపు 2 వేల మందికిపైగా పర్యాటకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాన భవన నిర్మాణం కోసం పలువురు దాతల ఆర్థిక సాహాయ సహకారాలతో వారంతంలో శని, ఆదివారాలు ఆలయానికి వచ్చే పర్యాటకులకు అన్న ప్రసాదాలు వితరణ చేయనున్నారు. ఇందులో భాగంగా ఆదివారం దాదాపు 2 వేల మంది పర్యాటకులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు రామాంజనేయులు, రాంప్రసాద్, అంజనరెడ్డి, అన్నదాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీగిరి మహేశ్వరి శక్తిపీఠం దేవి శరన్నవరాత్రి వేడుకలకు తరలి రండి


గోడ పత్రికలను విడుదల చేస్తున్న దేవేంద్ర స్వామి

పెనుకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త

పెనుకొండ మండలం చంద్రగిరి గ్రామంలో వెలసిన శ్రీగిరి మహేశ్వరి శక్తి పీఠం దేవి శరన్నవరాత్రి వేడుకలకు తరలిరావాలని దేవేంద్ర స్వామి కోరారు. పట్టణంలోని శ్రీకాశీ విశ్వేశ్వర ఆలయం ప్రాంగణంలో నవరాత్రి వేడుకల గోడ ప్రతిమలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలను వారు వివరించారు. శ్రీగిరి మహేశ్వర శక్తి పీఠంలో అక్టోబర్ 15వ తేది నుంచి 23తేది వరకు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. నవరాత్రుల వేడుకల్లో మొదటి రోజు బాలా త్రిపుర సుందరి అభిషేకం అలంకరణ మంగళహారతి తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. రెండవ రోజు గాయత్రి దేవి అభిషేకం, మూడవరోజు అన్నపూర్ణ దేవి అభిషేకం, నాలుగవ రోజు మహలక్ష్మి దేవి అభిషేకం, 5వ రోజు మహాచండి దేవి అభిషేకం, 6వ రోజు సరస్వతి దేవి అభిషేకం, ఏడవ రజు లలితా త్రిపుర సుందరీ దేవి అభిషేకం, ఎనిమిదవ రోజు దుర్గాదేవి అభిషేకం, తొమ్మిదవ రోజు మహిషాసుర మర్దిని అభిషేకం, 10వ రోజు సిద్ది ధాత్రి దేవి కలశారాధన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. చివరి రోజు గొల్లపల్లి రిజర్వాయర్‌లో తెప్పోత్సవం కార్యక్రమం ఉటుందని వివరించారు. భక్తాదులు శ్రీగిరి మహేశ్వర శక్తిపీఠంను సందర్శించి యజ్ఞ యాగాదులలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, నారాయణరెడ్డి, రమణారెడ్డి, కౌన్సిలర్ గిరి, వెంకటేషులు, జనార్ధన్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి తొందరలోనే జైలుకు.. చంద్రబాబునాయుడు జనంలోకి - బికె.పార్థసారథి


మాట్లాడుతున్న బికె.పార్థసారథి

పెనుకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త

జగన్‌రెడ్డి తొందరలోనే జైలుకు.. చంద్రబాబు జనంలోకి వస్తారని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పెనుకొండ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద 19వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా బికె మాట్లాడుతూ.. చంద్రాబునాయుడు అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. ప్రతిఒక్కరూ ఖండించాలని, ఈ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వా నికి వ్యతిరేకంగాప్రతీ ఒక్కరూ పని చేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. చంద్రబాబునాయుడుకి మద్దతుగా రాష్ట్రంలోనే కాకుండా దేశ, విదేశాల్లో మద్దతు పెరుగుతుందని వివరించారు. 2024లో చంద్రబాబునాయుడుని మరలా ముఖ్యమంత్రి చేసేంత వరకు ప్రతికార్యకర్త కృషి చేయాలని కోరారు. అనంతరం దీక్షచేస్తున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరాముడు, కేశవయ్య, బొక్సంపల్లి రామకృష్ణ, మైలారప్ప, నరసింహులు, చిన్న అంజినప్ప, శివయ్య, బాలునాయక్, పవన్ కుమార్, పీపారం చంద్ర, ఆదినారాయణ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్దతు ఇద్దాం..

తాడిమర్రి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

అక్రమంగా అరెస్టు అయి జైల్లో ఉన్న చంద్రబాబునాయుడుని విడుదల చేయించేందుకై తామందరం పట్టుదలతో నిరసన కార్యక్రమాలు చేయాలని తెలుగు దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష అన్నారు. జగన్ కుట్ర వల్ల కటకటాల పాలైన చంద్రబాబుకు మేమున్నామంటూ భరోసా కల్పించేందుకై గ్రామాల్లో చైతన్య పరుస్తున్నామని తెలిపారు. మరవపల్లిలో.. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబువెంట మేము అనే కార్యక్రమాన్ని బిసి సెల్ నాయకులు ఆత్మకూరు శ్రీనివాసులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నిడిగల్లు సర్పంచు నాగభూషణం మాట్లాడుతూ.. చంద్రబాబును విడుదల చేసే వరకు తామంతా నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని, ఇందుకు రాష్ట్రపతి, ప్రధానమంత్రి స్పందించి బాబు విడుదలకు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్, ఈడిగ మురళీ, కుళ్లాయప్ప, లక్ష్మీనారాయణ, తదితర వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.


శివంపల్లిలో కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

## చంద్రన్న తీరు స్కిల్ డెవలప్‌మెంట్... జగన్‌రెడ్డి తీరు కిల్ డెవలప్‌మెంట్....

- మేము సైతం బాబుకు తోడుగా " వాల్మీకీ సంఘం " శ్రేణులు - 19వ రోజుకు చేరిన టిడిపి రిలే నిరాహారదీక్షలు


మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ అధ్వర్యంలో " మేము సైతం బాబుకు తోడుగా వాల్మీకీ సంఘం " శ్రేణుల రిలే నిరాహార నిరసన ధీక్షలు.


ధీక్షాపరులకు సంఘీభావం తెలుపుతున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్, మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ బండారుఆనంద్,

గుంతకల్లు, అక్టోబర్ 01 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత వైకాపా ప్రభుత్వ పాలకులకు రాజకీయంగా ఎదుగుదల ప్రాధాన్యతగా కుట్రలే హద్దుగా పాలన సాగిస్తుండటం దురదృష్టకరమని, గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో పాలకులకు రాష్ట్ర అభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రజల సంక్షేమమమే ముద్దుగా పాలన సాగేదని టిఎన్ఎస్ఎఫ్ శ్రేణులు పేర్కొన్నారు. టిడిపి రాష్ట్రకమిటీ ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పర్యవేక్షణలో శాంతియుతంగా చేపట్టిన నిరసనగా రిలే నిరాహారదీక్షలు ఆదివారంకు 19వ రోజుకు చేరుకుంది. ఓ నియంతపై పోరాటంలో మేము సైతం అన్న నినాదంతో చేపట్టిన టిడిపి " వాల్మీకి సంఘం శ్రేణులు కేశప్ప, ప్రతాప్‌నాయుడు, కృష్ణారెడ్డి, వాల్మీకిరాము, నందీశ్వర్, ముక్కన్నగారి నారాయణ, గుమ్మనూరు భాస్కర్, గుమ్మనూరు సంతకర్, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ఉడదలశివ ప్రసాద్, జెల్లీవిజయ్, పులికొండ, తాటాకుల కృష్ణ, లక్ష్మన్న, గురుస్వామి, బాబు, మల్లప్పగారినాగరాజు, సుంకన్న, నాగన్న, అర్జున్, పశువుల చిన్నయ్య, గోవర్ధన్, తలారిశివ, శేఖర్, సురేష్, నెట్టికల్లు, పవన్, గురుప్రసాద్, గుమ్మనూరు గోవర్ధన్, జయరామ్ వాల్మీకి, రామాంజినేయులు, శేఖర్, నాగార్జున, శ్రీనివాసులు, లోకనాథ్, సూరి, ముక్కన్నగారి సాయి ప్రసాద్, ముక్కన్నగారి రామచంద్ర, గుమ్మనూరు శివకుమార్, బోయ మహేష్, ఆనంద్, ఏలూరు శీన, మహేష్, బోచ చంద్రశేఖర్, వాసు, మస్తాన్, రాము, రాజు, కుమార్, బాబు తదితరులు రిలే నిరాహారధీక్షలు చేపట్టగా వారికి మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌తోపాటు మాజీమున్సిపల్ వైస్‌చైర్మెన్ ఆర్.శ్రీనాథ్‌గౌడ్, రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి ఆర్.పవన్‌కుమార్‌గౌడ్, రాష్ట్రకార్యదర్శి వెంకటశివుడుయాదవ్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మెన్ బండారుఆనంద్, ఆర్.అనిల్‌కుమార్‌గౌడ్ తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా తెలుగుయువత నాయకులు మాట్లాడుతూ తెదేపా జాతీయ అధినేత మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్ల ప్రస్తుత వైకాపా రాష్ట్ర ప్రభుత్వం అవినీతి జరిగిందంటూ ఏ సాక్ష్యాలు చూపకుండా కక్ష్య సాధింపు తీరులో అక్రమ ంగా అరెస్ట్ చేసి రిమాండుకు తరలించడం హేయమన్నారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వ పాలకులకు, ప్రధానంగా వైకాపా అధినేతకు స్కిల్ డెవలప్‌మెంట్ పట్ల అవగాహన లేమి కారణంగా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో వైఫల్యం చెందారన్నారు. నాడు ముఖ్యమంత్రిగా స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్ ద్వారా యువత జీవనంకు చంద్రన్న దారి చూపగా అందుకు విరుద్ధంగా ప్రస్తుత వైకాపా అధినేత జగన్‌రెడ్డి పాలనలో కిల్ డెవలప్‌మెంట్ తీరును చూపిస్తుండటం దారుణంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో రాబోవు 2024 ఎన్నికల సమరంలో ముఖ్యమంత్రిగా మీరే అర్హులని యువత గుర్తించిందని, అన్నా చంద్రన్నా... అధైర్యం వద్దు, మేము మీవెంట ఉన్నాము, మరోమారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించాలని కోరుతున్నారన్నారు. ప్రజలు తమ విలువైన ఓటు హక్కు సద్వినియోగంతో వైకాపాను రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. తదుపరి సాయంత్రం టిడిపి శ్రేణులు ధీక్షాపరులకు కొబ్బరిబోండాంలను అందించి ధీక్షలను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తు ఎమ్మెల్యే పద్మావతి,



శ్రమదానం చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని ఎమ్మెల్యే జొన్న లగడ్డ పద్మావతి అన్నారు.జాతీయ సేవా పథకం ఆద్వర్య ంలో (స్వచ్చతాహీ సేవా)లో భాగంగా ఆదివారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏక్ దారీఖ్ ఏక్ గంట ఏక్‌సాత్ కార్యక్రమానికి ముఖ్య అథితి లుగా ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఇందులో బాగంగా పారిశుద్ధ్య కార్మి కుల విశిష్ట సేవలను గుర్తించి శాలువలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరము మండల ప్రజాప్రతినిదులతో కలసి శ్రమ దాన కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్బంగ వారు మాట్ల డుతు మన ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవడం మన అంరి బాధ్యత అన్నారు.పరిసరాల పరిశుబ్ర తవలన అందరం ఆరోగ్యంగా ఉంటా మన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత గ్రామాల్లో ఉన్నపుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటా మన్నారు.సంపూర్ణ పారిశుద్ధ్యంతో ప్రజా ఆరోగ్యం కాపాడుకోవచ్చు నన్నారు. పరిసరాల పరిశుభ్రత పై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నా రు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆలూరి రమణరెడ్డి, ఎంపిడిఒ తేజో త్స్న,ఇఒఆర్‌డి దామోద ర్‌రమ్మ,ముత్యాలుశీనా, నందినేని మల్లి, ఎం పీపీ సునీత, జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచు పార్వతి, ఎంపిటిసి కాలవ వెంకటలక్ష్మి,వైస్‌ఎంపీపీ రామ్‌గోపాల్, వైస్ ఎంపీపీ2 సాకేలక్ష్మినారా యణ,మనేరి కొండమ్మ, పురుషోత్తం, పెద్దకొం డయ్య, పూలనారా యణ స్వామి, చికెన్ నారాయణస్వామి,జెసిఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, మండల కన్వీనర్ నరేష్,బుల్లే నారాయ ణస్వామి,బుల్లే రాజ, ముసలన్న, రశీదు,గాందీనగర్ ప్రసాద్ తోపాటు అదికారులు,వైసిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

## పారదర్శకతే ప్రామాణికంగా ప్రభుత్వ పాలన ఎమ్మెల్యే పద్మావతి



సంక్షేమ పథకాలగురించి అడిగి తెలు సుకుంటున్న ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం అక్టోబర్ 1 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించేందుకు పార్టీ కుల,మత,వర్గరహితంగా పారదర్శకతనే ప్రామాణికంగా తీసుకొని ప్రభుత్వం కృషిచేస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,విద్యాసలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి అన్నారు.ఆదివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని నీలారెడ్డిపల్లి,కొర్రపాడు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం చేపట్టారు.గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు వివరించారు.కుటుంబాల లబ్దిని బుక్‌లెట్ ద్వారా ప్రజలకు వివరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లడుతు సంక్షేమానికి చిరునా మ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతుందన్నారు.గత టిడిపీ ప్రభుత్వనికి ప్రస్తుత వైసిపి పాలనకు మద్య తేడా గమనించాలన్నా రు.పేద ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. అందరి సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రిని ఆశీ ర్వదించాలన్నారు.ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు జ డ్పిటీసి నీలం భాస్కర్, ముత్య లుశీనా. నందినేని మల్లి, ఎంపి డిఒ తేజోత్స్న, పూలనారాయ ణస్వామి, సర్పంచు పార్వతి, వై స్ సర్పంచు శ్రీనివా స్‌రెడ్డి, ఎం పిటిసి శివారెడ్డి, మండల కన్వీన ర్ నరేష్,నాగలింగారెడ్డి, రాధమనో హర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామక్రిష్ణరెడ్డి, వివి దశాఖల అదికారులు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాలి

### - రోలర్ స్కేటింగ్‌క్రీడాకారులకు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి పిలుపు



రోలర్ స్కేటింగ్ క్రీడాకారులను అభినం దిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

రోలర్ స్కేటింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు.జిల్లా రోలర్ స్కే టింగ్ ఛాంపియన్ షిప్‌లో భాగంగా ఆదివారం 35వ అంతర్ జిల్లా ఛాంపి యన్‌షిప్ సెలక్షన్ ట్రైల్స్-2023 అనంతపురం నగరంలో జరిగాయి. దాదాపు 30 మంది క్రీడాకారులు జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో పాల్గొని ప్రతిభ చాటి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాప్తాడు ఎమ్మె ల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతపురం రూరల్ మండలం పరిధిలోని జగన్న కాలనీలో అందుబాటులో ఉన్న సిమెంట్ ప్లాట్ ఫారాలను అవసరమైతే రోలర్ స్కేటింగ్ పోటీలకు ఉప యోగించుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

## నాలుగున్నరేళ్లలో ప్రజల కోసం టీడీపీ ఏనాడైనా దీక్షలు చేసిందా..?!

### - చేసిన పాపాలకు చంద్రబాబు శిక్ష అనుభవించక తప్పదు - మంత్రి రోజాపై టీడీపీ నాయకుల వ్యాఖ్యలు దారుణం - విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త

అవినీతి, అక్రమాలకు పాల్పడిన చంద్రబాబును అరెస్టు చేస్తే గగ్గోలు పెడు తూ దీక్షలు చేస్తున్న టీడీపీ నాయకులు గడిచిన నాలుగున్నరేళ్ళలో ఏనాడైనా ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం దీక్షలు చేసిందా అని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ప్రశ్నించారు. పట్టణంలోని స్థానిక వైసీపీ కార్యాల యంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. చంద్రబాబు చేసిన పాపాలకు శిక్షణ అనుభవించక తప్పదని ఆయన జైలుకు వెళితే టీడీపీ నాయకులు తప్ప ప్రజలెవరూ పట్టించుకోవడం లేదన్నా రు. రాష్ట్రమంతటా ఆందోళనలు చేస్తున్న టీడీపీ శ్రేణులు వాస్తవాలను జీర్ణిం చుకోలేపోతున్నారని విమర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో కుంభకోణం జరిగిందని ప్రజలందరికీ తెలుసని అయితే అక్రమాలు జరు గలేదని టీడీపీ నాయకులు సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టీడీపీ ఆందోళన కార్యక్రమాల్లో కుల విద్వేషాలను రెచ్చగొ డుతు న్నారన్న ఆయన న్యాయ వ్యవస్థపైన, న్యాయమూర్తులపైన పరోక్షంగా దాడులు చేస్తు న్నారని ఆరోపించారు. ప్రపంచంలో అవినీతికు ఆధ్యుడు చంద్ర బాబని ఆయ న పెద్ద అవినీతి చక్రవర్తని తప్పు చేశాడు కాబట్టే కింది కోర్టు, హైకోర్టు కూడా ఆయనకు బెయిల్ ఇవ్వలేదని టీడీపీ నాయకులు గుర్తుం చుకోవాలన్నారు. టీడీపీ ఎన్ని దీక్షలు, ఆందోళ నలు చేసినా చంద్రబాబు నీతిపరుడని ప్రజ లు ఎప్పటికీ నమ్మరన్నారు. మంత్రి రోజాపై టీడీపీ నేత బండారు సత్యనా రాయణ వ్యాఖ్యలు దారుణమ ని ఆయన వ్యాఖ్యలు సభ్య సమాజం తల దిం చుకునేలా ఉన్నాయని వాపోయారు. పోలీ సులు ఆయ నపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. విలేఖరుల సమావేశంలో ఎంపీ పీ చం దా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం. నరసిం హులు, కమ్మ, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు బి.తేజో నాధ్, కె.గోవిందు, జోగి వెంకటేష్, వజ్రకరూరు పీఏసీఎస్ ఛైర్మెన్ సుధీ ర్‌రెడ్డి, వైసీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సి.పి.వీరన్న, వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఏ.సి.ఎర్రిస్వామి, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సామానాయక్, సుంకమ్మ పాల్గొన్నారు.

## కేసులకు భయపడే ప్రసక్తే లేదు

### - మాజి ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి - కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



నిరాహార దీక్షలో పాల్గొన్న నాయకులు



అనంతపురం క్లాక్‌టవర్,అక్టోబర్ 1,ప్రభాతవార్త: పోలీసులు ఎన్ని కేసులు పేట్టిన భయపడే ప్రసక్తే లేదు అని కేసులతో ఉద్యమాలను అపలేరని అనంతపురం మాజి ఎమ్మెల్యే వై.ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు.మాజి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సాగుతున్న రిలే నిరాహార దిక్షల శిభిరాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్బంగా ఆయన మాటా ్లడుతూ వైసిపి ప్రభుత్వం పోలీసుల ప్రోత్స హంతో ఉద్యమాలను అనచాలని ప్రయత్నిస్తోందని,పార్టీ క్యాడర్‌పై కేసులు పేట్టి భయపెట్టాలని చూస్తో ందన్నారు.చంద్రబాబు నాయుడును విడుదల చేసేంత వరకు ఉద్యా మాలు కోనసాగిస్తామన్నారు.

దీక్షలో పాల్గొన్న వాకిరి నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమి ంప జేశారు. ఈ రోజు దీక్షలో గోపాల్ గౌడ్,నెట్టేం కోండయ్య, బోయ పాటి బాలప్ప, కుమార్,వెంకటేష్, మురళి, గంగవరం అం జి,పుల్లప్ప, శ్రీనివా సులు, కోండయ్య, గంగాధర, నాగభూషణం, షాషావలి, బోయ పాటి చరణ్, రఘు, అంజనేయులు, ఓబులేషు, ఎర్రిస్వామి, సిద్దప్ప, సుబ్బ రాజు, నారా యణస్వామి, నల్లప్ప. అరుధతి, మల్లికా చౌదరి, ఆది లక్ష్మి, అంజలి, అక్ష్మి కాంతమ్మలు పాల్గొన్నారు.

**పలువురు సంఘీభావం :** బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరా టానికి మేము సైతం అని పలువురు టిడిపి శ్రేణులు సంఘీభావం ప్రకటిం చారు.సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మ ణ్యం,తలారి ఆదినారాయణ, దేవల్ల మురళి,మారుతి కుమార్ గౌడ్, సరి పూటి రమణ,నారాయణ స్వామి యాదవ్, నటేష్ చౌదరి,రాజా రావు, పోతుల లక్ష్మినరసిం హులు, బొమ్మి నేని శివ,గోల్ల సుదాకర్ నాయుడు, కుం చెపు వెంకటేష్, వంకదారు వెంకటకృష్ణ, జేయ భాషా,బోయపాటి బాలప్ప,వడ్డే మురళి,షౌకత్ ఖాన్,డై మండ్ రఫీ,కాకర్ల ఆదినారాయణ, చిరోళ్ళ రామాంజనేయులు, చెరుకూరి సుదాకర్, జరిపిటి పరుశురాం, గంగ వరం అంజి,మారుతి నాయుడు, పరం దామ, రాజేంద్ర,గంగానగర్ వెంకటేష్,ఆది,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భైరవకొండ భద్రత..ఎవరిది బాధ్యత..!



యథేశ్చగా సాగుతున్న మట్టి దోపిడీ

తాడిపత్రి, అక్టోబరు 1,ప్రభాతవార్తః హైదరాబాద్ అంటేనే చార్మినార్ గుర్తుకు వచ్చినట్లు యాడికి అనగానే గుర్దొచ్చేది భైరవకొండ. అలా ంటి తీపి గుర్తును మట్టి మా ఫియా మరి కొద్ది కాలం లోనే చెరిపేసేలా దోపిడీ సాగిస్తో ం ది. అధికారం తోడుగా..అధికారుల అండగా మారడంతో భైరవకొండ తన ఉనికిని కోల్పోయేలా పరిస్థితి దాపురించింది. ఇటీవల స్థానికులు భైరవకొండ వద్ద సాగుతున్న తవ్వకాలను అడ్డుకొని అధికారులకు ఫిర్యాదు చేసినా అప్ప టికప్పుడు ఆపడం, తర్వాత పట్టించుకోకపోవడం రివాజుగా మారింది. తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే పెద్ద ఎత్తున మట్టి దోపి డీ సాగుతున్నా నిలువరించాల్సిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యంత్రాలతో మట్టిని త వ్వి పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో వందలాది ట్రిప్పులు తరలిస్తున్నా ఇటు రెవెన్యూ, అటు గనుల శాఖ అధికారులు మామూళ్ల మత్తులో మగ్గుతున్నార నే ఆరోపణలు వినిపిస్తున్నాయి. యంత్రాలతో తవ్వినప్పుడల్లా 70 నుంచి 80 ట్రాక్టర్ల మట్టిని తరలిస్తూ రోజుకు రూ. 50 వేల వరకు ప్రభుత్వ ఆదా యానికి గండికొడుతున్నా అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరి స్తున్నారనే విమర్శలున్నాయి. ఉన్నతాధికారులైనా భైరవకొండ చుట్టూ రక్షణ ఏర్పాట్లు చేపట్టి సహజసిద్ధమైన తీపిగుర్తును కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పేదలకు అండగా వైఎస్ఆర్ భీమా కార్పోరేటర్ మీనాక్షమ్మ



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న కార్పోరేటర్ మీనాక్షమ్మ

అనంతపురం సిటీ, అక్టోబర్ 1 ప్రభాతవార్త

పేదలకు అండగా వైఎస్ఆర్ భీమా నిలుస్తోందని కార్పోరేటర్ మీనాక్షమ్మ పేర్కొన్నారు. నగరంలోని 26వ డివిజన్ పరిధిలోని హమాలీ కాలనీకిచెందిన షేక్ హుస్సేన్ వలి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ భీమా ద్వారా తక్షణ సాయం కింద రూ.10వేల నగదును స్థానిక కార్పోరేటర్‌మీనాక్షమ్మ చేతులు మీదుగా పంపినీ చేశ్శారు. ఈసందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ.. పేదలు ఎవరూ కుటుంబ పెద్ద మరణంతో ఆర్థిక ఇబ్బందులు పడకూడదన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ భీమా పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రమాద వశాత్తుమృతి చెందితే రూ.5 లక్షలు, సహజ మరణానికి రూ.లక్ష ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి అందించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మృతుడు షేక్ హుస్సే న్ వలి, కుటుంబాన్ని ఆమె పరామర్శించి అధైర్య పడవద్దని అన్ని విధాలా అండగా ఉంటామని భరసా ఇచ్చారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ భీమా ద్వారా తక్షణసాయం అందించామని, మిగిలిన రూ.90వేలు కూడా త్వరలోనే అందిస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు నాగార్జునరెడ్డితోపాటు సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్ భీమా మిత్ర తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలి

### - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు, అక్టోబర్ 01, ప్రభాతవార్త

సంక్షేమాల రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పుట్టపర్తి శా సన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నాయకులకు పిలుపునిచ్చారు. మం డల పరిధిలోని బండ్లపల్లి, భైరాపురం, పోతులకుంట, లోచర్ల, గ్రామం లో ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని జరగ బోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దే శం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజుబాగుంటేనే రాజ్య ం బాగుంటుందని, రైతలు ముఖాల్లో ఆనందం చూడాలన్నదే జగనన్న సంక ల్పమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయా లని, ప్రతి కార్యకర్త తమ పరిధిలో ఉన్న ఇళ్ళకు వెళ్ళి మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరిం చి వారిని ఓట్లు అడగాల న్నా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గీతాబాయి, రూప్లానాయ క్, కన్వీనర్ జగన్మోహ న్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్య క్షు లు రెడ్డప్పరెడ్డి, ఎర్రబల్లి తిప్పా రెడ్డి, మహబూబ్ బాషా, మైనా రిటీ నాయకులు షాన్‌షేట్, మా జీ సర్పంచ్ నంజిరెడ్డి, శ్రీని వాసులు చక్కీ రప్ప, రామచంద్ర, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల గృహ నిర్బంధం



చలపతిని గృహ నిర్బంధం చేసిన దృశ్యం



తన వర్గీయులతో నివాసం వద్ద రమేష్‌రెడ్డి

హిందూపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

బిజెపి నాయకులు రమేష్‌రెడ్డి, శ్రీఛత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు కెవి చలపతిలను పోలీసులు ఆదివారం గృహ నిర్బంధం చేశారు. హిందూ పురం ప్రాంతంలో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్దంగా పశు కబేళాల నిర్వహణ, విక్రయాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టాల్సి న సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోలేదని కొన్ని రోజుల క్రితం మీడియా సమావేశంలో వారు ప్రశ్నించిన విషయం తెలిసిందే. అదే సమయ ంలో వారు మాట్లాడుతూ అధికారులు చర్యలు తీసుకోకపోతే రానున ్న ఆదివారం ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించిన క్రమంలో పోలీసులు ఈ మేరకు వారిని గృహ నిర్బంధం చేశారు. పశువధశాలలను నియంత్రించాల్సి ంది పోయి ప్రశ్నించిన మాపై పోలీసులు వివక్షంగా వ్యవహరించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతూ కొందరు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని వారు విమర్శించారు.

## జగన్ నీ పాపం పండుతుంది



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

( మొదటి పేజీ తరువాయి ) అరాచకాలను తెలుపుతు న్నారని చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శాంతియుతంగా కార్యక్రమాలు చేపడుతుంటే 144 సెక్షన్‌ను అమలు పరిచి ప్రజలు రోడ్డుపైకి రాకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. తమపై 11 అక్రమ కేసులు బనాయించారని ఈ కేసులకు బయపడే ప్రసక్తే లేదన్నారు. నిరసన తెలపడం రాజ్యాంగంలో కల్పించిన హక్కు అని, ఈ విషయం గుర్తించుకుంటే మంచిదని హితవు పలికారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి ఖూనీ చేశారని ఆరోపిం చారు. అధికార పార్టీ నాయకుల బెదరింపులకు ఎవరూ భయపడరని, రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులను భయపెట్టే విధంగా అక్రమ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. అక్రమ కేసులు నిలబడవని, పోరాటాలు ఉద ్యమాలు తమకేమీ కొత్త కాదన్నారు. సొంత బాబాయిని హత్య చేసిన నింధితులను కాపాడుకోవడంలో ఉన్న శ్రద్ద ప్రజలపై లేదన్నా రు. సొంత బాబాయినిహత్యకు గావించిన గొడ్డలికదిరిలో కొనుగోలు చేశారని తెలిపారు. తండ్రి అది. కారాన్ని అడ్డం పెట్టుకుని కోట్లకు పడగెత్తిన సైకోజగన్ అవినీతి గురిం చి మాట్లాడే అర్హత ఏ మాత్రం లేద న్నారు. నీ తండ్రి ప్రతి పక్షనా యకుడిగాఉన్నప్పుడు అది కారం చేపట్టిన తర్వాత నీ ఆస్తుల గురించి అందరికీ తెలిసిందే అన్నారు. 10 సంవత్స రాలుగా బెయి ల్‌పైన ఉన్న చంద్ర బాబు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, వచ్చే రోజుల్లో గట్టిగా బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంఘా లనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



సుధీర్, విజయసాయి, విష్ణువర్ధన్, సాయికుమార్

కొత్తచెరువు, అక్టోబర్ 01, ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆదివారం జరిగిన అండర్17 వాలీబాల్ పోటీల్లో పుట్టపర్తి నియోజకవర్గం నుండి సుధీర్, విజయ్, సాయి, విష్ణువర్ధన్, సాయికు మార్ అనే నలుగురు విద్యార్థులు వాలీబాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లుగా వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులైన క్రీడాకారులకు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.